

ఆవతరణ వేడుకలకు సిద్ధమవుతున్న ట్యాంక్‌బాడ్



పేరేడ్ గ్రౌండ్‌లో విన్యాసాలు చేస్తున్న సాయుధ బలగాలు



హైదరాబాద్ వార్త

# అటు ఎండలు ..ఇటు జ్వరాలు

- -ఉష్ణోగ్రతలతో పాటే పెరుగుతున్న వైరల్ ఫీవర్స్
- -తలనొప్పి, కండరాల నొప్పి ..నాలుకతడి ఆరిపోవడం
- -డయేరియా,వాంతుల లక్షణాలతో సతమతం
- -ప్రభుత్వ ,ప్రైవేట్ ఆసుపత్రులల్లో పెరుగుత్ను బాధితులు
- -ఎండలో తిరిగేటప్పుడు జాగ్రత్తలు తప్పవంటున్న వైద్యులు



**హైదరాబాద్, మే 31,ప్రభాతవార్త:**
ఎండలు ప్రజల్ని అల్లాడిస్తున్నాయి. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో ఎటు చూసినా వైరల్ జ్వరాల బాధితులు కనిపిస్తున్నారు. వాంతులు, విరేచనాలు, ఒళ్లునొప్పుల వంటి లక్షణాలతో సతమతమవుతున్నారు. ఇప్పటికే పలుప్రాంతాల్లో ఉష్ణోగ్రత 40డిగ్రీలకు పైన నమోదువుతుండటంతో వేడి జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య కూడా పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. ఒక్కో క్లినికల్ వద్ద 50మందికి పైగా జ్వరపీడితులు ఉంటున్నట్లు తెలుపుతున్నారు. ఫీవర్ ఆస్పత్రికి కూడా కొద్దిరోజులుగా ఔట్ పేషెంట్ (ఓపి) కూడా పెరుగుతుంది. కార్పొరేట్ ,ప్రైవేట్ ఆస్పత్రులల్లో ఒకేసారి కనీసం అయిదారుగురు బాదితుల్ని చూస్తున్నామని చెబుతున్నారు. కండరాలు పట్టేయడం, సొమ్మసిల్లడం, నీరసించిపోవడం, చెమటలు పట్టడం, నాలుకతడి ఆరిపోవడం, వాంతులు, వీరేచనాలు కళ్లుతిరగడం ,తలనొప్పి తదితర లక్షణాలు వీరిలో ప్రధానంగా కనిపిస్తుంన్నాయని చెబుతున్నారు. ఎండలో ఎక్కువగా తిరిగేవారు ఎక్కువగా ఈజ్వరాల భారిన పడుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగాద్విచక్రవాహనాలపై తిరిగేవారు వేసవి జ్వరాల బారినపడే ముప్పు ఉందని వారు వివరించారు. రేకుల ఇళ్లు, మేడల్లో బాగా పై అంతస్తుల్లో ఉండేవారు. బస్సుల్లో తిరిగేవారు కూడా వేసవి ప్రభావానికి గురవుతున్నారని తెలుపుతన్నారు. పరిశుభ్రమైన నీరు తాగకపోతే ప్రమాదాలను కొనితెచ్చుకున్నట్లే అనేది వైద్యుల మాట. ప్రధానంగా హోటళ్లు, చాట్ దుకాణాలు, బస్సు స్టేషన్‌లు, రైల్వే స్టేషన్ల్ వద్ద ఏనీరు పడితే ఆఆనీరు తాగడం వల్ల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆహారం విషయంలోనూ ఆరోగ్యకరమైన పదార్థాల్ని మాత్రమే తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు.

### ఇలా చేయండి ..

ఎక్కువగా ఇంట్లో తయారు చేసే పండ్ల రసాలు తీసుకోవాలి. నీరు గ్లూకోజ్ ,జావ ,బార్లీ ,మజ్జిగ, రాగి అంబలి, సగ్గుబియ్యంతో చేసిన పానియాలు తీసుకోవడం మంచిది. నీటి శాతం కోల్పోతున్న వారు తాగే నీరులో ఉప్పు, పంచదార వేసుకని తాగాలి. ఉదయం 8గంటలకే బయటకు వెళ్లాలి. సాయంత్రం 6గంటల తర్వాత బయటి పనులు పూర్తి చేసుకోవాలి. ఎండల్లో తిరిగేవారు తప్పనిసరిగా గొడుగులు, టోపీలు ధరించాలి. వాంతులు ,విరేచనాలు అవుతున్నప్పటికీ ఎక్కువగా నీరు తాగిస్తూనే ఉండాలి. రోడ్లపక్కన విక్రయించే ఆహారం తినకూడదు. అపరిశుభ్రమైన నీరు తాగకపోవడం మంచింది. మాంసం, గుడ్లు , నూనె పదార్థాల జోలికి వెళ్లకూడదు. వేడిగా, తాజాగా ఉండే ఆహారం తీసుకోవాలి.

### అప్రమత్తంగా ఉండాలి..

ప్రధానంగా ఎండ వేడిమి, కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్ల వ్యాధులు వస్తాయి. ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడం ద్వారా వ్యాధులు రాకుండా చూసుకోవచ్చు. నివారణకు వైద్యులు సహాలను పాటించాలి. వేసవిలో శరీరంలో నీటిశాతం తగ్గకుండా జాగ్రత్తపడాలి. రోడ్ల పక్కన లభించే అపరిశుభ్ర ఆహార పదార్థాలను తినొద్దు. జలుబు ,తుమ్ములు , ఒళ్లునొప్పులతో మొదలయ్యే జ్వరం,. నాలుగైదు రోజుల పాటు ఇబ్బంది పెడుతుంది. మరీ ఎక్కువగా ఉంటే వైద్యులని సంప్రదించి చికిత్స తీసుకోవాలి.

## జూన్ 10నాటికి పాఠశాలలను అందంగా తీర్చిదిద్దాలి

**-స్కూల్ ప్రారంభరోజే విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్,మే 31,ప్రభాతవార్త:**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆలియాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులతో పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్వాలిఫైడ్ టీచర్లతో ఉత్తమ విద్య అందించడంతోపాటు, పాఠశాలల్లో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా అందంగా తీర్చిదిద్ది విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచిప్లే గ్రౌండ్స్,క్వాలిపై టీచర్స్ ఉన్నారని అన్నారు. జూన్ 4వ తేదీ నాటికి అన్ని పాఠశాలల్లో టెక్ట్‌బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేయుటకు సిద్ధం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఆర్.రోహిణి, జిల్లా కోఆర్డినేటర్ రజిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ విశ్వనాథం గుప్త, డిప్యూటీ డీఈవో వెంకటేశ్వర్లు, టిఎల్‌ఎఫ్ ప్రెసిడెంట్ కె.రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## పరేడ్ మైదానం వద్ద పటిష్టమైన బందోబస్తు

**-బేగంపేట ట్రాఫిక్ అడిషినల్ డిసిపి ఎస్.రంగారావు**

**బేగంపేట మే 31,ప్రభాతవార్త**
తెలంగాణా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు జూన్ 2 న సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో ట్రాఫిక్ బద్రతపై పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు బేగంపేట ట్రాఫిక్ అడిషినల్ డీసీపీ సాలె రంగారావు తెలియజేసారు.రాష్ట్ర నలుమూలల నుంచి బస్సులలో పరేడ్ మైదానం వద్దకు వస్తున్న వారికి ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ వసతి కల్పిస్తున్నామన్నారు.అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వీవీఐపీల కార్లకు సంబంధించి కూడా పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు.అలాగే ట్రాఫిక్ అత్యవసర పరిస్థితిలను ఎదుర్కొనేందుకు ట్రాఫిక్ డైవర్షన్ ఇస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాహనాలకు మాత్రమే పరేడ్ మైదానం వద్ద పార్కింగ్ వసతి కల్పిస్తున్నామన్నారు. జింఖానా మైదానంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు,అమరవీరుల కుటుంబసభ్యుల వాహనాలకు మాత్రమే పార్కింగ్ సౌకర్యం ఉంటుందన్నారు.అలాగే ట్రాఫిక్ అత్యవసర పరిస్థితుల నుంచి బయట పడేందుకు ఎస్ బీ ఐ జంక్షన్, వై ఎమ్ సీ ఏ, సీ టీ ఓ,తాడ్‌బండ్ జంక్షన్లలో ట్రాఫిక్ డైవర్షన్ ఇస్తున్నామని తెలియజేసారు.ఈ సందర్భంగా హైదరాబాద్ నగర పోలీసు కమీషనర్ కొత్త కోట శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో డీసీపీ సుబ్బరాయుడు,అడిషినల్ డీసీపీలు ట్రాఫిక్ బద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.ఈ ట్రాఫిక్ బందోబస్త్‌లో 4గురు ఏసీపీలు,24మంది ఇన్స్‌పెక్టర్లు,ఎస్సైలు,హెడ్‌కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లు,హోంగార్డులు మొత్తం 450మంది ట్రాఫిక్ పోలీసులు బందోబస్తులో పాల్గొంటున్నారని ఆయన చెప్పారు.పరేడ్ మైదానం వద్ద ఎవరికి కేటాయించిన పార్కింగ్‌లో మాత్రమే తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని అడిషినల్ డీసీపీ సూచించారు.

## తెలంగాణ ఆవిర్భవించి 11 సంవత్సరాలు పూర్తి

**-సాగరహారం....మిలియన్‌మార్చ్‌లను ఇంకా మరిచిపోని ఉద్యమకారులు**



మిలియన్ మార్చ్‌తో కదంతొక్కిన ఉద్యమకారులు

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి రేపటితో 11 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతోంది. సరిగ్గా జూన్ 2న 2014న దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది. భాషా ప్రాతిపదికన 1956లో ఆవిర్భవించిన ఎపిలో ఒకప్పుడు భాగంగా ఉన్న తెలంగాణ 58 ఏళ్ళ తర్వాత ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయింది. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ప్రాంతంలో ఉద్యమం సాగి, ఈ ఉద్యమాలు భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటులో పరిమితులను బైట పెట్టాయి. ప్రజల మధ్య చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక అసమానతలు, విభేదాలు, వివిధ ప్రాంతాల మధ్య నెలకొన్న భావోద్వేగాలు ఈ ఉద్యమానికి ఊపిరిలూదుతూ వచ్చాయి. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం అంటే హైదరాబాద్ నగరంలో జరిగిన మిలియన్ మార్చ్ గుర్తుకు వస్తుంది. అంతేకాకుండా అమరుల బలిదానాలు, ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు, అనేక మందిది పోరాటాల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించింది. రాష్ట్ర ఏర్పడి పదేళ్ళు పూర్తయినా భాగ్యనగరంలో పలు ప్రాంతాలు నాటి పోరాట ఘటనలు నేటికి సాక్షిభూతంగా నిలిచి ఉన్నాయి. మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె, సాగరహారం ఇలా అనేక ఉద్యమాలు, స్మృతులు పెనవేసుకున్న హైదరాబాద్ నగరం దశాబ్ది వేడుకలకు సిద్ధమైంది. 2012 సెప్టెంబరు 30న రాజకీయ జేఏసీ మిలియన్ మార్చ్ నిర్వహించిందది. అనంతరం ఈ ప్రాంతానికి సాగరహారంగా పేరుమార్చిందది. తెలంగాణ మిలియన్ మార్చ్ సందర్భంగా ఎలాంటి హింసాత్మక సంఘటనలు జరగవని జేఏసీ లిఖిత పూర్వ హామీ ఇవ్వడంతో ప్రభుత్వం షరతులతో కూడిన అనుమతులతో గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ట్యాంక్‌బండ్ నుంచి నెక్లెస్‌రోడ్‌కు మారిన ఆందోళన గన్‌పార్క్ స్థూపం, ఇందిరాపార్కు, ఖైతరాబాద్ ఫ్లైఓవర్, సికింద్రాబాద్ క్లాక్ టవర్ ఇలా అనేకచోట్ల నుంచి ఊరేగింపులు ప్రారంభం కావడంతో నగరం కాస్తా జన సంద్రంగా మారిందది. తెలంగాణ ఉద్యమకారులు లక్షలాదిగా తరలివచ్చి రాత్రి ఏడు గంటలు దాటినా కూడా కదలకుండాఉండడం ఉద్యమాకారులపై పోలీసులు భాష్పవాయులను ప్రయోగించారు. కాగా మిలియన్ మార్చ్‌ను మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించారు. 144 సెక్షన్ విధించినా పట్టించుకోకుండా అశేష జనవాహిని చేరుకుని విజయవంతం చేశారు. మిలియన్ మార్చ్ ఘటన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటవుతుందన్న నమ్మకాన్ని పెంచింది. మరీముఖ్యంగా 42 రోజుల పాటు సకల జనులు సమ్మెలో పాల్గొనడం చరిత్రలో నిలిచి ఉంటుంది.

## హైటెక్‌సిటీకి ధీటుగా నార్సింగి మున్సిపల్‌ను అభివృద్ధి చేస్తాం

**- చైర్‌పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్**

**- బాధ్యతలు తీసుకున్న చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌లు**

**- శుభాకాంక్షలు, అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు**



నార్సింగి మున్సిపల్ నూతన చైర్ పర్సన్‌గా నాగపూర్ణ, వైస్ ఛైర్మన్ విజయ్‌బాబులను సన్మానించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు.

**నార్సింగి, మే 31 ప్రభాతవార్త :**
హైటెక్‌సిటీకి ధీటుగా నార్సింగి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తామని నూతన చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, కమీషనర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డిల సమక్షంలో 14.మంది కౌన్సిలర్లు ఏకగ్రీవంగా నూతన చైర్ పర్సన్‌గా మైలారం నాగపూర్ణను, వైస్ ఛైర్మన్‌గా విజయ్‌బాబులను ఎన్నుకున్నారు. వీరిద్దరికి ఆర్డీఓ నియామక పత్రాలను అందజేశారు. అలాగే కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి రిజిస్ట్రార్‌లో సంతకాలు చేయించి శుభాకాంక్షలు తెలిపారు. చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి, రాష్ట్ర డైరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ చైర్మన్ బి.జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మరో చైర్మన్ అనిల్ కుమార్ యాదవ్, పిసిసి ప్రతినిదులు ఫహీమ్ ఖురేషి, ముంగి జైపాల్‌రెడ్డి, సీనియర్ నేతలు క్యాతం అశోక్ యాదవ్, మాజీ సర్పంచ్ అశోక్, కిరణ్, వినోద్, రాము, వేణగౌడ్, శ్రావణ్, వెంకటేష్, ప్రేమ్‌గౌడ్, హరికృష్ణ, గణేష్, లక్ష్మణ్, భాస్కర్, తదితరులు నూతన చైర్ పర్సన్, వైస్ ఛైర్మన్‌లకు పుష్పగుచ్చాలిచ్చి, పూలదండలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచాను పేల్చారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని, మిఠాయిలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ ఛైర్మన్ విజయ్‌బాబులు మాట్లాడుతూ 13.మంది కౌన్సిలర్ల మద్దతు వల్లనే మాకు ఈ పదవులు వచ్చాయని, వారందరికి అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మున్సిపాలిటీలో ఏ అభివృద్ధి పనులు చేయాలన్నా సభ్యులందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని, సమిష్టి నిర్ణయంతోనే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. అభివృద్ధి విషయంలో కుల,మత,పార్టీలకు అతీతంగా పని చేస్తామన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో చేయలేని అభివృద్దిని కేవలం వచ్చే ఆరు నెలల్లో చేసి చూపిస్తామని తెలిపారు. మున్సిపల్ నిధులతో పాటు జెనరల్ నిధులను పెద్ద ఎత్తున తీసుకువస్తామని, రేయింబవళ్లూ కష్టపడి నార్సింగిని రంగారెడ్డి జిల్లాలోనే ఆదర్శ మున్సిపాలిటీగా మారుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య..

**కొంపల్లి, మే 31, ప్రభాతవార్త**
ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాచుపల్లి సబ్ ఇన్స్‌పెక్టర్ సంధ్య తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్, శ్రీకాకుళంకు చెందిన వీరవర్ధనన (33) అతని భార్య, ఆరు నెలల కుమారుడితో కలిసి కౌసల్య కాలనీ, ఎస్ఎస్‌కే అపార్ట్‌మెంట్ నందు నివసిస్తున్నారు. వీరవర్ధన్ వృత్తి పరంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. తన భార్య డెలివరీ కోసం వారి తల్లితండ్రుల ఇంటికి శ్రీకాకుళంకు వెళ్ళడంతో.. గత కొంతకాలంగా ఇంట్లో ఒక్కడే ఉంటూ ఆర్థిక సమస్యలు తట్టుకోలేక మే 30వ తేదీన సమారు 9గంటలకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఐటి కారిడార్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**-ఇద్దరు యువకులు మృతి**

**గచ్చిబౌలి, మే 31 ప్రభాతవార్త**
గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలో శుక్రవారం తెల్లవారు జామున చోటు చేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనం మీద వెళ్తున్న ఇద్దరు యువకులు మృతిచెందారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... గచ్చిబౌలి ఐటి కారిడార్ పరిధిలోని గౌలిదొడ్డిలో నివాసం ఉంటూ చదువుకుంటున్న నచ్చిరెడ్డి నవీన్(22) తనతో పాటు చదువుకుంటున్న స్నేహితుడు ముళ్లపూడి హరీష్ చౌదరి(22)తో కలిసి గురువారం అర్థరాత్రి దాటిన తరువాత(శుక్రవారం తెల్లవారు జామున) 2.30 గంటల ప్రాంతంలో తాము నివాసం ఉంటున్న గౌలిదొడ్డి నుంచి గచ్చిబౌలి వైపు ద్విచక్రవాహనం (ఎపి10 ఎఎస్1350) మీద బయలుదేరారు. ఈక్రమంలో విప్రో చౌరస్తాకు కొద్ది దూరంలో వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం ఒక్కసారిగా అదుపుతప్పింది. ద్విచక్ర వాహనం వేగం ఎక్కువగా ఉండడంతో వాహనం అదుపుతప్పి రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనం మీద నుంచి ఎగిరి కిందపడిపోయిన నవీన్, హరీష్ చౌదరిల తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించగా, సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఇద్దరు యువకులను స్థానికంగా ఉన్న కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే నచ్చిరెడ్డి నవీన్, హరీష్ చౌదరిలు మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఈమేరకు నవీన్ సోదరుడు సింహాద్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# నగరంలో వంచకులు

**-యాక్సిడెంట్ నాటకమాడి డబ్బు దండుకుంటారు**

**-ఐతే బెదిరింపు, లేకపోతే పిక్ పాకెటింగ్**

**-పోలీసుల ప్రత్యేక నిఘా**



**హైదరాబాద్, మే31, ప్రభాతవార్త:** రద్దీగా ఉన్న ప్రాంతంలో మోటర్ బైక్ పైనుంచి పడిపోతున్నట్లు నటించి సాయం చేద్దామని వచ్చిన సామాన్యులను ఏమార్చి వారి వస్తువులు, లేదా నగదు కాజేసే తోడు దొంగల ముఠా నగరంలో హల్ చల్ చేస్తోంది. దొంగతనాలు నేరుగా చేయకుండా కాన్‌మేన్, వంచకుడు, మాయగాళ్ళ తరహాలో ప్రజలను ఏమరుపాటుగా చేసి మరీ మోసాలకు పాల్పడుతున్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాలను ఎంచుకుని వీరు తమ పథకాన్ని అమలు పరుస్తారు. హైదరాబాద్‌లో ఇటీవలె ఇలాంటి ఘటనలు రెండుకు పైగా జరుగగా, అశ్వరావు పేట ఖమ్మం జిల్లాల్లో ఒక చోరీ కేసు నమోదయింది. రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఇదే తరహా చోరీలు జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ చోరీల్లో ఒక చోట దొంగతనం చేశాక, తిరిగి నెల రోజుల వరకూ అక్కడ చేయకుండా ఇతర ప్రాంతాలకు వెళ్ళి మోసాలు కొనసాగిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో పోలీసులు గుర్తించారు. గత రెండు మూడు నెలల నుంచి ఈ తరహా మోసాలు వరుసగా జరుగుతున్నట్లు సమాచారం. ఐతే, బేగంపేట, బోయినపల్లి ప్రాంతాల పోలీసులు వీరిపై నిఘా పెట్టి సీసీ కెమేరాల్లో వారి కదలికలు గమనించారు. ఖమ్మం, సత్తుపల్లి ప్రాంతాల పోలీసుల కూడా ఏమరుపాటు దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక దృష్టి సారించారు. వివిధ ప్రాంతాల్లో చేసే ఈ చోరీల్లో నిందితులు వేరు వేరు వాహనాలు వాడినా గానీ, ఎరుపు రంగు బైక్‌నే చోరీలకు పాల్పడుతూ సవాల్ విసురుతున్నట్లు తెలుస్తోంది. ఈ కేసుల్లో ఇద్దరు వ్యక్తులు తోడు దొంగలుగా పాల్గొంటారనీ, అయితే వీరు చిన్న చిన్న ముఠాలుగా విడిపోయి రాష్ట్ర వ్యాప్తంగా ఏమరుపాటు చోరీలను కొనసాగిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

### బెదిరించి ఏమారుస్తారు:


రోడ్డుపై వెళ్తున్న కారుని అడ్డగించి, చిన్నపాటి రోడ్డు ప్రమాదాన్ని సృష్టించి, రాష్ డ్రైవింగ్ పేరుతో బెదిరింపులకు దిగి డబ్బు దండుకున్న మోసగాడిని కర్ణాటక పోలీసుల సాయంతో హైదరాబాద్ నార్త్ జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవలె జరిగిన ఈ సంఘటనలో ఇది పథకం ప్రకారం చేసిన నేరంగా పోలీసులు గుర్తించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసుల వివరాల ప్రకారం, ఏనుక ఎజ్రా షారోన్ వినీత్(25) అనే యువకుడు వివిధ సందర్భాలలో తన మోటర్ బైక్‌ను వాడి ఫేక్ యాక్సిడెంట్‌లను సృష్టిస్తూ బెదిరింపు చర్యలకు పాల్పడి సామాన్యుల నుంచి డబ్బు గుంజుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇటీవలె అతడి ఏమరుపాటు చోరీ బాధితుడైన నగర వాసి హరీష్ కుమార్‌జీ నుంచి నిందితుడు వినీత్ యాక్సిడెంట్ నాటకమాడి డబ్బు డిమాండ్ చేశాడు. ర్యాష్ డ్రైవింగ్ పేరుతో కేసు పెడతానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దాంతో దిక్కు తోచని స్థితిలో బాధితుడు రూ.16,000 నగదును వినీత్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడంతో, నిందితుడు ఏమీ కానట్టు కింద పడున్న తన బైక్‌ని తీసి రెప్పపాటులో ఊడాయించాడు. ఇది గమనించిన బాధితుడు, ఇదంతా నాటకమని అనుమానమొచ్చి పోలీసులను ఆశ్రయించగా కేటుగాడి గుట్టు బయట పడింది..

### పోలీసువారి సూచన:

కొత్త పంథాలో రోజూవారీ దొంగతనాలు ఎక్కువవుతుండడంతో పాదచారులు అప్రమత్తంగా ఉండాలంటూ ఫిలింనగర్ పోలీసులు సూచించారు. ముఖ్యంగా బైక్ పైనుంచి పడిపోతున్న సామాన్యులు పిక్ పాకెటర్లని అనుమానం వస్తే సాయం చేసేందుకు వెళ్ళవద్దని తెలిపారు. ఈ మోసపూరిత ప్రక్రియని అమలు పరిచే విధానంలో దొంగల పథకాన్ని వివరిస్తూ, చోరీ చేసే సమయంలో ఇద్దరు దొంగలుంటారని తెలిపారు. తొలుత జనంలో కలిసిపోయిన ఒకడు ప్రజల్లో ఎవరిని ట్రాప్ చేయాలో గుర్తించి రెండో వాడికి ఫోన్లో చెబుతాడనీ, అనంతరం మరొకడు ఆ ప్రాంతానికి ద్విచక్రవాహనంపై వచ్చి, తోడు దొంగ చెప్పిన చోటే బండిని ఆపి పట్టుతప్పి క్రింద పడిపోతున్నట్లు నటిస్తాడన్నారు. అతడికి సాయం చేయడానికి వచ్చే ఒకరిద్దరు జనాల్లో గుట్టుగా ఫోన్లో మాట్లాడిన దొంగ కలిసిపోయి బండి మీదనుంచి కింద పడ్డ వాడిని పైకి లేపుతున్నట్లు నటిస్తూ సాయం చేసే ఇతరుల జేబులో ఫోన్, పర్సు వంటి విలువైన వస్తువులు కాజేస్తాడన్నారు. అనంతరం వారిద్దరూ బైక్‌పై ఊడాయిస్తారనీ, సాయం చేసినవారు తమ జేబు పిక్‌పాకెట్ కొట్టినట్లు ఆలస్యంగా తెలుసుకుంటారన్నారు. ఇలాంటి సంఘటనే బంజారాహిల్స్‌లో తాజాగా చోటు చేసుకుంది. రెప్పపాటులో జరిగిన ఈ ఘటనలో లంగర్‌హౌస్ ప్రాంతానికి చెందిన యం.విజయ్‌కుమార్ బండి మీద నుంచి కింద పడిన వ్యక్తికి సాయం చేసే క్రమంలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. బంజారాహిల్స్‌లోని హోటల్ భీమాస్‌కు వెళ్ళి టిఫిన్ చేసి పార్కింగ్ లాట్‌లో ఉన్న కారు తీసేందుకు తిరిగి వస్తుండగా, ఒక వ్యక్తి బైక్‌పైనుంచి కింద పడిపోయినట్లు నాటకమాడగా, అది చూసిన విజయ్‌కుమార్‌తో పాటు మరో వ్యక్తి సాయం చేసే క్రమంలో విజయ్‌కుమార్ జేబులో సెల్‌ఫోన్ దొంగిలించాడు. ఆ ఇద్దరూ హుటాహుటీన వెళ్ళిపోగా, తన ఫోను దొంగతనానికి గురైన విషయం బాధితుడికి ఆలస్యంగా తెలిసింది. చుట్టుప్రక్కల ప్రాంతాలు వెతికినా లాభం లేకపోవడంతో, అతడు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఐపీసీ 420, 379 సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.


## ట్రాఫిక్ మళ్లింపుతో వాహనదారులకు తప్పని ఇక్కట్లు

**ముషీరాబాద్, మే 31, ప్రభాతవార్త:**
నగర నడిబొడ్డు అయిన ట్యాంక్‌బండ్ వద్ద ట్రాఫిక్ మళ్లింపుతో వాహనదారులకు ఇక్కట్లు తప్పటం లేదు. జూన్ 2 ట్యాంక్‌బండ్‌పై నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా ముందస్తుగా శుక్రవారం నుండే ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టిన విషయం తెలిసినదే. అసలే స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం అయ్యాక ఈ ప్రాంతాలలో ట్రాఫిక్ ఎక్కువయ్యి, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు ఏదో ఒక సందర్భంలో ట్యాంక్‌బండ్‌పై నుండి వెళ్లే వాహనాలను దారి మళ్లిస్తూ ఉండటంతో ఈ ప్రాంతం నుండి ప్రయాణించటం ప్రత్యక్ష నరకంగా ఉంటోందని వాహనదారులు వాపోతున్నారు.



మూసివేసిన రోడ్డు, ట్రాఫిక్ మళ్లింపుతో కిక్కిరిసిన వాహనాలు

## స్టెప్వెల్ పునరుద్ధరణ.. బయో గ్యాస్ యూనిట్ కోసం ఒయూ అవగాహన ఒప్పందం



ఒప్పంద పత్రాలను చూపిస్తున్న రిజిస్ట్రార్ ప్రొ.లక్ష్మీనారాయణ సోహాస్ బృందం

**తార్నాక, మే 31 ప్రభాతవార్త :**
స్టెప్వెల్ పునరుద్ధరణ, బయోగ్యాస్ యూనిట్ కోసం ఉస్మానియా యూనివర్సిటీ అవగాహణ ఒప్పందాలపై శుక్రవారం సంతకం చేసింది. ఒ.యూలో సుస్థిర, వారసత్వ సంరక్షణను ప్రోత్సహించడానికి రెండు అవగాహన ఒప్పొందాలపై సంతకం చేసినట్లు తెలిపింది. చారిత్రాత్మక బావుల పునరుద్ధరణ మొదటి ఒప్పందం. ప్రభుత్వేతర సంస్థ అయిన సొసైటీ ఫర్ ది అడ్వాన్స్ మెంట్ ఆఫ్ హుమన్ ఎండివర్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో ఒ.యూ ప్రాంగణంలో ఉన్న మూడు చారిత్రాత్మక మెట్ల బావులను పునరుద్ధరించనున్నారు. అదేవిదంగా సాహే ప్రతిపాదించిన ప్రణాళికల ఆధారంగా చుట్టు ప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పునరుద్ధరణ ప్రాజెక్టుకు అవసరమైన నిధులను భద్రపరుచడం వంటి పనులను చేపట్టనున్నారు. సోహాన్, అహుజా ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఒయూతో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ రెడ్యా నాయక్, ప్రొ.జిబి రెడ్డి, ప్రొ.శ్రీనివాసులు ప్రొ.పాట్రిక్‌తో పాటు డా.వై.సోహాన్ బృందం ఎ.రచనా,సినియానా కుంద్రా, రాజ్ బాబు, దేవేందర్ కె. అహుజా తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్ అయిన ఉద్యోగులకు తప్పక గుర్తింపు ఉంటుంది

**- నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ**



రిటైర్ అయిన ఉద్యోగులను సత్కరిస్తున్న నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ తదితరులు

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
పదవీ బాధ్యతలను వృత్తిలో సక్రమంగా నిర్వహించి రిటైర్ అయిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందని హైదరాబాద్ నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ అన్నారు. శుక్రవారం అశోకనగర్ నగర కేంద్ర గ్రంథాలయంలో గ్రేడ్-2 లైబ్రేరియన్ సుధాకర్, గ్రేడ్-3 లైబ్రేరియన్ శైలజల పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో అభినందన సత్కార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ పదవి విరమణ ఉద్యోగానికే గాని వయస్సుకు కాదన్నారు. పదవిలో నిర్వహించిన విధులు నిర్వహించిన తీరు అధికారులు, ప్రజల్లో సుస్థిరస్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శాగంటి అయోధ్య, బొల్లం మహేందర్, గ్రంథాలయ రిటైర్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కొక్కుల దేవేందర్, బుచ్చయ్య, సత్యనారాయణ, వెంకటేశ్, సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శారద శంకర మఠంలో సువర్ణ భారతీ మహోత్సవం

**యూసుఫ్‌గూడ, మే 31, ప్రభాతవార్త :**
మోతీనగర్‌లోని శ్రీ శృంగేరి శారద శంకర మఠంలో సువర్ణ భారతీ మహోత్సవం ఈనెల 2వతేది ఆదివారం నిర్వహించనున్నారు. శ్రీశృంగేరి జగద్గురువుల దివ్య ఆశీసులతో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించనున్నారు. దీనిలో ప్రఖ్యాత గైనకాలజిస్టు డాక్టర్ జయంత్‌రెడ్డి పాల్గొని స్త్రీలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై అవగాహన సదస్సు, ఉచిత పరిక్షలు, వైద్య సహాయం, ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



ప్రోగ్రాంలో పాల్గొన్న యువతకు సర్టిఫికేట్లు అందజేసిన దృశ్యం

**హైదరాబాద్, మే 31,ప్రభాతవార్త :**
యువత వివిధరంగాల్లో రాణిస్తూ అత్యుత్తమంగా కెరీర్లో స్థిరపడేందుకు సహరించే విధంగా ఆమని ఫౌండేషన్ కృషి చేస్తుంది. ఈమేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి మార్గనిర్దేశనం చేసేందుకు స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. యువత వారికి ఇష్టమైన రంగాల్లో స్థిరపడే విధంగా మెంటర్ ఆశాలత (ఎంఎస్ఎంఈ) సర్టిఫైడ్ ట్రైనర్ అరిషియా కెరీర్ కన్సల్టెంట్ వారికి మార్గనిర్దేశం చేశారు. ఉద్యోగం, వ్యాపారంలో ఎలా రాణించాలనే విషయాలపై వివరించారు. మారుతున్న కాలానుగుణంగా స్కిల్ డెవలప్‌మెంట్ కూడా అవసరమని సూచించారు. ఈకార్యక్రమంలో ఆమని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ఆమని, వైస్ ప్రెసిడెంట్ భారతి, ట్రెజరర్ యమున తోపాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అఖిలభారతీయ సఫాయి మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సుభాష్



డి.సుభాష్‌ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
అఖిలభారతీయ సఫాయి మజ్దూర్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా డి.సుభాష్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘ్ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్మసింగ్ కర్మ, రాజ్‌పాల్ మెహ్రోలియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం బాగ్‌లింగంపల్లిలోని నెహ్రూనగర్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సుభాష్ ఎంపికైన సందర్భంగా అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ తనకు ఇచ్చిన అవకాశాన్ని వమ్ము చేయడానికి సంఘం అభివృద్ధికి తోడ్పాటును అందించడంతో పాటు పేరు, ప్రఖ్యాతలను తీసుకువచ్చే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్మసింగ్ కర్మ, రాజ్‌పాల్ మెహ్రోలియా, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఇంచార్జ్ ఢిల్లీ విశాల్ చన్వారియా, ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడు మురారి లాల్ బాగ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు బి.ప్రకాశ్, సి.ధర్మవీర్, సి.విశాల్‌సింగ్, బి.ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో అద్భుతమైన చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం



వివిధ రూపాలలో శ్రీ పరమ శివుడి చిత్రాలు



చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం చిత్రం

**చార్మినార్,మే 31 ప్రభాతవార్త :**
హిందూ సంప్రదాయం,హిందూ మతం అతి ప్రాచీనమైనవి. భారత దేశంలో ఎన్నో పురాతనమైన దేవాలయాలు ఉన్నాయి. మన దేశ నాగరికతాభివృద్ధికి పట్టు కొమ్మలు లాంటి దేవాలయాలను పరిరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపై ఉంది. హైదరాబాద్ పాతబస్తీలో ఎన్నో దేవాలయాలు,మందిరాలు ఉన్నాయి. కాగా చార్మినార్‌కు దగ్గరలో కొంత కాలం క్రితం చార్‌కమాన్ షరాఫా అసోసియేషన్ ఆధ్వర్యంలో చార్మినార్ శ్రీ మహదేవ్ దేవాలయాన్నిన్ని నిర్మించారు. నిత్యం భక్తులతో మహదేవ మందిరం రద్దీగా ఉంటుంది. జంట నగరాలలోని భక్తులతో పాటు చార్మినార్‌ను తిలకించటానికి వచ్చే సందర్శకులు చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరాన్ని సందర్శిస్తుంటారు. మందిరంలో వివిధ రూపాలలో ఉన్న శ్రీ పరమ శివుని చిత్రాలు ఉన్నాయి. అదే విధంగా రాజస్థాన్ నుంచి తీసుకు వచ్చిన స్పటిక్ లింగాన్ని మందిరంలో ఏర్పాటు చేశారు. స్పటిక శివలింగానికి ఎదురుగా నంది విగ్రహం ఉంది. మహదేవ్ మందిరంలో శ్రీ గణేష్,శ్రీ సంతోషీ మాత,శ్రీ లక్ష్మీ మహా విష్ణువు మందిరాలతో ఇతర మందిరాలను నిర్మించారు. కాగా కొత్తగా మహదేవ్ మందిరాన్ని నిర్మించక ముందు పాత మందిరం ఆవరణ లో పురాతనమైన శివ లింగం ఉంది. దేశంలోని అన్ని ప్రాంతాలు నుంచి వస్తున్న భక్తులు ఈ శివ లింగానికి ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహిస్తుంటారు. మందిరం పై భాగాన నిర్మించిన శ్రీ పార్వతీ పరమేశ్వరుల చిత్రాలను భక్తులు ఎంతో ఆసక్తితో తిలకిస్తుంటారు. శివరాత్రి మహోత్సవాలు మందిరంలో ఘనంగా జరుగుతాయి. 21 వేల రుద్రాక్షలను భక్తలను చార్‌కమాన్ షరాఫా అసోసియేషన్ తరుపున పంపిణీ చేస్తారు. కార్తీక మాసంలో కార్తీక మాస మహోత్సవాలు,అన్న ప్రసాద కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుగుతాయి. స్వామి వారిని దర్శించి పూజలు నిర్వహించటం వల్ల తాము కోరుకున్న కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసిస్తారు. కాగా మందిరం అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చార్‌కమాన్ షరాఫా అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ కుమార్ అగర్వాల్ తెలిపారు.

# జీవో 60 ప్రకారం వేతనాలివ్వాలి

**-కనీసవేతనాల అడ్వైజరీ బోర్డు పూర్వచైర్మన్ నారాయణ**



కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌ను కలిసి వినతిపత్రం సమర్పిస్తున్న కనీసవేతనాల అడ్వైజరీ బోర్డు పూర్వచైర్మన్ పి.నారాయణ

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
హైదరాబాద్ మెట్రోవాటర్‌వర్క్స్ సీవరేజ్‌లో ఔట్‌సోర్సింగ్ పద్దతిలో పనిచేస్తున్న మీటర్ రీడర్లకు, బిల్ కలెక్టర్‌లకు జీవో 60 ప్రకారం కేటగిరి-2 ద్వారా వేతనాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్‌బి కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు, కనీసవేతనాల అడ్వైజరీ బోర్డు పూర్వచైర్మన్ పి.నారాయణ కోరారు. ఈ మేరకు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారత్నం, ప్రధాన కార్యదర్శి బి.కిరణ్‌కుమార్‌లతో ప్రతినిధి బృందం కార్మిక శాఖ అదనపు కమిషనర్ డాక్టర్ ఇ.గంగాధర్‌ను శుక్రవారం కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. కాంట్రాక్టర్లు ఇవ్వాల్సిన వేతనాల బకాయిలు ఇప్పించాలని, ప్రతి నెల వేతనాలు సక్రమంగా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, ఒకే ఏజెన్సీ విధానం ఏర్పాటు చేయడంతో పాటు రెయిన్‌కోట్లు, టోపీలు, గుర్తింపు కార్డులు, యూనిఫాం ఇప్పించే విధంగా తగిన విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అదనపు కమిషనర్‌ను కలిసిన వారిలో ఉపాధ్యక్షులు పి.బాలసుందర్ రాజు, ఎన్.కృష్ణ, ఎన్.రామ్‌చందర్, పి.ఆంజనేయులు, ఎం.నర్సింహరాజు, సురేశ్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శులు జి.సురేశ్, ఎ.శ్రీనివాస్‌రెడ్డి, బి.వెంకటరెడ్డి, జి.పద్మారావు, కార్యదర్శులు జె.జగన్, ఎం.కొండల్, డి.అనీల్‌కుమార్, ఎం.నర్సింగరావు, కోశాధికారి వై.ప్రవీణ్‌కుమార్ తదితరులున్నారు.

# ఐటి విజయగాధలపై పుస్తకావిష్కరణ



దిటెక్ ఫినిక్స్ సత్యంస్ 100డేస్ టర్నరౌండ్ పుస్తకంను ఆవిష్కరిస్తున్న భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తదితరుల దృశ్యం

**హైదరాబాద్, మే 31 ప్రభాతవార్త :**
మనోహరన్, వి.పట్టాభిరాం రచించిన "ది టెక్ ఫినిక్స్ సత్యంస్ 100 డేస్ టర్నరౌండ్" తెలుగు అనువాద సంచికను శనివారం హైదరాబాద్‌లోని టెక్ మహింద్రా లెర్నింగ్ వరల్డ్‌లో వేడుకగా జరిగిన ఒక కార్యక్రమంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు , మాజీ సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్, సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్(సిబిడిటి) మాజీ చైర్మన్ కెవి.చౌదరి పాల్గొన్నారు. ఈ పుస్తకంను ఆర్బీఐ స్టాండింగ్ ఎక్స్‌టర్నల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు టిఎన్.మనోహరన్, ప్రఖ్యాత పబ్లిక్ స్పీకర్, ఎడ్యుకేటర్ వి.పట్టాభిరాం సంయుక్తంగా రచించారు. భారతదేశం అత్యంత ముఖ్యమైన ఐటీ విజయ గాథలలో ఒకదానిని ఆసక్తిగా వివరించారు. ఇది నాయకత్వం మరియు స్థిరత్వం యొక్క పరివర్తన శక్తిని వెల్లడిస్తుంది. పుస్తకం గురించి రచయిత మనోహరన్ మాట్లాడుతూ "ది టెక్ ఫీనిక్స్ సత్యంస్ 100.డేస్ టర్నరౌండ్" తెలుగు ఎడిషన్‌ను విడుదల చేయబోతున్నట్లు వెల్లడించటానికి నేను సంతోషిస్తున్నాను. ఈ పుస్తకం భారతదేశ ఐటీ చరిత్రలో ఒక కీలక ఘట్టాన్ని వెల్లడిస్తుంది. సంక్షోభాన్ని విజయంగా మార్చిన స్థిరత్వం, నాయకత్వంను ప్రదర్శిస్తుంది. ఈ కథను తెలుగులోకి అనువదించడం ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఎందుకంటే ఈ ప్రభావంతమైన కథనాన్ని తమ మాతృభాషలో చదివే అవకాశం పొందడం వల్ల వారు మరింత స్ఫూర్తిని పొందగలరు అని అన్నారు. అధ్భుతమైన కార్పోరేట్ రెస్క్యూ ఆపరేషన్ గురించి ఈ పుస్తకం చర్చిస్తుంది. భారీ పెట్టుబడి పెట్టే ఒక మదుపరిని ఎంచుకోవడం మంచి సత్యంను విజయవంతమైన సంస్థగా మరియు కార్పోరేట్ సమగ్రతను చిహ్నంగా మార్చడం వరకూ తీసుకున్న నియంత్రణ వరకు ఇది చెబుతుంది. ఉద్యోగులు, పెట్టుబడిదారులు మరియు కస్టమర్లతో సహా వాటాదారుల ప్రయోజనాలను కాపడటంలో మరియు భారతదేశం యొక్క అంతర్జాతీయ ఖ్యాతిని పునరుద్దరించడంలో తెలుసుకున్న విలువైన పాఠాలు యొక్క లోతైన వీక్షణను కూడా ఇది అందిస్తుంది. ఈ పుస్తకం యొక్క తెలుగు వర్షన్ ఎమెస్కో ప్రచురించింది. అమేజాన్ సహా అన్ని ప్రధాన పుస్తక దుకాణాల్లో అందుబాటులో ఉంటుంది.

## ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండాలి

**-జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు రావు**

**-ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ అవగాహన ర్యాలీ**



**అత్తాపూర్ మే31,ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండాలని రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వర్లు రావు పేర్కొన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ మండల పరిధిలోని అరంఘర్ చౌరస్తాలో జిల్లా వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఆశావర్కర్లతో కలిసి ర్యాలీ నిర్వహించి పొగాకు నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా వై ద్యాధికారి వెంకటేశ్వర్లు రావు మాట్లాడుతూ...ప్రతి పౌరుడు పొగాకుకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పొగాకు నివారణకు సహకరించాలని అన్నారు. ప్రతి సంవత్సరం మే 31 ప్రపంచ పోగాకు వ్యతిరేక దినంగా జరుపుకుంటామని ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది పోగాకు బానిసాలుగా మారి ప్రాణాలు పొగొట్టుకుంటున్నారని పొగాకు ఒక బానిస అయిలే మరి చపోవడం కష్టమని కావున ప్రతి ఒక్కరూ పొగాకుకు దూరంగా ఉండి పొగాకు రహిత దేశం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పివో ఎన్‌సిడి డా.రాకేష్,ఎంఓ డా.రాఖీ, ఎంఓ డా.ఫీరోజ్‌ద్దీన్,ఎంఓ డా.స్వాతీ,డా.సంగీత,హెచ్ఈఓ కేశవు,హెచ్ఎస్ శివ కుమార్, హె చ్ఎస్ సురేఖ,ఆశావర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

## వారణాసి విశ్వనాథుని దర్శించుకున్న బిజెపి నేతలు



**అత్తాపూర్ మే31,ప్రభాతవార్త :** పవిత్రమైన కాశీ నగరంలో ఉన్న విశ్వనాథ్ సాయంకాల స్పర్శదర్శనంను తెలంగాణ బిజెపి నాయకులు చేసుకున్నారు. బిజెపి జాతీయ ఉపాధ్యక్షరాలు డికె అరుణ నేతృత్వంలో బొక్క బాల్ రెడ్డి ,బిజెపి నాయకులు కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ..కాశీ శివలింగం స్పర్శ దర్శన తన పూర్వ జన్మ సుకృతం అని,ఆలయ పరిసరాలు సర్వాంగ సుందరంగా చేశారిన అన్నారు. తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు సుఖ:సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్టు పేర్కొన్నారు. దర్శనం తర్వాత డికె అరుణ ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించారు. ఆలయ మహంత్ రాజన్ భూషణ్ త్రిపాఠి స్పెషల్ ఏర్పాట్లు చేశారు.

## యువకులపై దాడిచేసిన నిందితుల రిమాండ్



వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ రావుల గిరిధర్, ఏసీపీ జయపాల్‌రెడ్డి ఇతర అధికారులు

**సికింద్రాబాద్, మే 31 ప్రభాతవార్త:**
రోడ్డు పక్కన నిలబడి మాట్లాడుకుంటున్న యువకులపై దాడి చేసి నగదు, సెల్‌ఫోన్‌లు లాక్కున్న నిందితులను అరెస్ట్ చేసి చిలకలగూడ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రావుల గిరిధర్ ఇందకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. వారాసిగూడ మహ్మద్‌గూడ వద్ద గల అక్బర్ హోటల్ వద్ద బుదవారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ముగ్గురు యువకులు, ఒక యువతి పరీక్షలలో వచ్చిన మార్కుల కోసం మాట్లాడుకుంటుండగా వారాసిగూడ బ్రాహ్మణబస్తీకి చెందిన మహ్మద్ ఖయ్యుంబేగ్ కుమారుడు మహ్మద్ రహీబేగ్ (20), మహ్మద్‌గూడకు చెందిన మహ్మద్ ఖదీర్ పాషా కుమారుడు మహ్మద్ షేక్ హుస్సేన్ (19), వారాసిగూడకు చెందిన మహ్మద్ ఇసాక్ కుమారుడు మహ్మద్ సమీర్ (20), మహ్మద్‌గూడకు చెందిన సయ్యద్ జిలానీ కుమారుడు సయ్యద్ అహ్మద్ పాషా (19), మహ్మద్‌గూడకు చెందిన మహ్మద్ మన్సూరుద్దిన్ కుమారుడు మహ్మద్ వసిఉద్దిన్ (19)లతో పాటు మరో నిందితుడు, మరో ఇద్దరు మైనర్‌లు వారిపై దాడి చేశారు. దెబ్బలకు తట్టుకోలేక వారు అక్కడి నుంచి స్కంధగిరి ప్రాంతానికి పారిపోగా నిందితులు బైక్‌లపై వెంబడించి మరీ దారుణంగా దాడి చేశారు. ఒక యువకుడి వద్ద ఉన్న రూ. వెయ్యి, సెల్‌ఫోన్ లాక్కున్నారు. రాత్రి 12గంటల సమయంలో బాధితులు చిలకలగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు నిందితుల వివరాలను సేకరించారు. నిందితుల్లో 5 మందితో పాటు ఇద్దరు మైనర్లను అరెస్ట్ చేసి వారివద్ద నుంచి రెండు స్కూటర్‌లు, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. మైనర్‌లను జువైనల్ హోంకు తరలించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ఏసీపీ జయపాల్‌రెడ్డి, చిలకలగూడ ఇన్‌స్పెక్టర్ అనుదీప్, డీఐ రమేష్, ఎస్సైలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వల్ల రాజకీయ రంగంలోకి వచ్చిన విద్యావంతులు

**-త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావి ఎస్.జనార్ధనమూర్తి**



ప్రసంగిస్తున్న త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి

**చిక్కడపల్లి, మే 31 ప్రభాతవార్త:**
నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ పెట్టి ఎందరో విద్యావంతులను రాజకీయరంగంలోకి తీసుకువచ్చారని త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అన్నారు. శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో పద్మశ్రీ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు సంస్మరణ సభ త్యాగరాయ గానసభ నిర్వహణలో అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన కళావిఎస్.జనార్ధనమూర్తి మాట్లాడుతూ అవినీతి ఆస్కారం లేని రాజకీయాలు కావాలని ఎనీఆర్ ఆకాంక్ష అని, అందుకే విద్యావంతులు, మేధావులకు పార్టీ టికెట్లు ఇచ్చి ప్రోత్సహించారని గుర్తు చేశారు. నేడు రాజకీయంలో ఉన్న ఎందరో ప్రముఖులకు ఎన్టీఆర్ ప్రేరణ అని అన్నారు. ఎన్టీఆర్ సినీరంగంలో కానీ రాజకీయ రంగంలో నైనా ఒక సంచలనం, ఒక ప్రభంజనం అని అన్నారు. మూవీ ఆర్ట్స్ అసోసియేషన్ కార్యవర్గసభ్యుడు, సినీనటుడు మాణిక్ మాట్లాడుతూ ఒకనాడు తెలుగు వారిని మద్రాసీలుగా పిలువబడే సమయంలో ఎన్టీఆర్ సిఎంగా తెలుగుజాతికి గుర్తింపు తెచ్చారన్నారు. సంక్షేమ పథకాల రూపకల్పనకు ఆధ్యుడు ఎన్టీఆర్ అని, పేదలకు ఊపాయికి కిలోబియ్యం, జనతావస్త్రాలు, గృహసదుపాయం కల్పించిన మహనీయుడు అని కొనియాడారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు కె.అరుణ, జిఎస్.ఆర్ట్ అధినేత, ప్రముఖ గాయకుడు జి.శ్రీనివాస్, చింతలపాటి సత్యనారాయణమూర్తి, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా పార్కు ధర్నాలో పాల్గొన్న బిజెపి నాయకులు



ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

**మైలార్‌దేవ్‌పల్లి,మే 31 ప్రభాతవార్త :**
నగరంలోని ఇందిరా పార్కు వద్ద కేంద్ర మంత్రి వర్యులు జి.కిషన్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఛలో ఇందిరా పార్కు ధర్నా కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డితో పాటు నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు తరలి వెల్లారు. ఈ సందర్బగా ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన సూత్రదారులను అరెస్ట్ చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలువురు బిజెపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసిన పాతబస్తీ బిఆర్ఎస్ నాయకులు



బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కేటీఆర్‌ను బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వింగ్ ఇంఛార్జి సాయి కిరణ్ కలిసినప్పటి చిత్రం

**చార్మినార్,మే 31 ప్రభాతవార్త :**
చార్మినార్ వద్ద బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెశిడెంట్ కె.తారక తారక రామారావును పాతబస్తీ బహదూర్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ యూత్ వింగ్ ఇంఛార్జీ సాయి కిరణ్‌తో పాటు పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్బంగా సాయి కిరణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాలలోను విఫలమైందని తెలిపారు.

## ఎస్ఎస్‌సీ సప్లిమెంట్రీ పరీక్షల సందర్భంగా 144 సెక్షన్

**హైదరాబాద్, మే31, ప్రభాతవార్త:**
పదవతరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంగా నగరంలో పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి ప్రకటించారు. పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల దూరంలో 5 మందికి మించి ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు పోలీసులను ఆదేశించారు. జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకూ పదిరోజుల పాటు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకూ ఉండే పరీక్షా సమయాల్లో ఎటువంటి హింసాత్మక, అసాంఘిక చర్యలూ జరక్కుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో నగరంలో శాంతిభద్రతలకై తీసుకునే చర్యలలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తరువులో పేర్కొన్నారు. కాగా, 144 సెక్షన్‌లో డ్యూటీలో ఉన్న పోలీసులతో పాటు మిలట్రీ ఆఫీసర్లకీ, హోంగార్డులకీ, విద్యాశాఖ ఫ్లైయింగ్ స్క్వాడ్‌లకూ, అంతిమ ఊరేగింపులకూ మాత్రం మినహాయింపులున్నట్లు తెలిపారు. ఈ పదిరోజులు సప్లిమెంటరీ పరీక్షా సమయాల్లో పోలీసు శాఖ నిబంధనను ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 144 కింద చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

## యువత క్రీడారంగంలో రాణించాలి



**అత్తాపూర్ మే31,ప్రభాతవార్త :**
యువత క్రీడారంగంలో రాణించాలని ద్వారా ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం ద్వారా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిస్మత్‌పూర్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ....క్రీడాలు మానసికోల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరూ తప్పకుండా ఆటలు అడాలని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు,ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్,మే 31 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 1వ తేదీ శనివారం ఉదయం 10.30 నుంచి 12 గంటలు వరకు సుల్తాన్ షాహి ఫీడర్ పరిధిలో,డార్జిల్లింగ్ ఫీడర్ పరిధిలో 12 నుంచి 1 గంట వరకు, తలాబ్‌కట్ట,ఎన్ఎస్ కుంట ఫీడర్ల పరిధులలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,ఛత్రినాక,బాయిస్ టౌన్,జహనుమా ఫీడర్ల పరిధులలో మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటలు వరకు,అన్వర్ మిర్చ్,బాబానగర్ ఫీడర్ల పరిధులలో శనివారం ఉదయం 10.30 గంటలు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,హష్మాబాద్,సిఆర్‌పిఎఫ్ ఫీడర్ల పరిధులలో 2.30గంటలు నుంచి సాయంత్రం 4.30 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. బహదూర్‌పుర ఓహెచ్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10.30 నుంచి 12.30 గంటలు వరకు,ఎన్ఎంగూడ ఓహెచ్ ఫీడర్ పరిధిలో 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు,ప్రైస్ కాలనీ ఫీడర్ పరిధిలో 2 నుంచి 4.30 గంటలు వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు వెల్లడించారు.

## రామంతాపూర్‌లో అనుమతులు లేకుండా వెలుస్తున్న కాలనీలు..!

# పైసా పన్ను లేకుండా భవనాలు : సిఎం ఆదేశాలు బేఖాతర్



రామంతాపూర్ భగాయత్‌లో అనుమతి లేకుండా వెలిసిన నిర్మాణాలు



మంతాపూర్ భగాయత్ కాలనీలో నిర్మించిన భారీ భవనాలు

**ఉప్పల్, మే 31 ప్రభాతవార్త :** ఇక్కడ ఇళ్లు నిర్మిస్తే అనుమతులు అక్కర్లేదు.. పైసా ఆస్తిపన్ను తీసుకోరు. ఉచితంగా మంచినీరు ఇస్తారు. సిసి రోడ్లు, డ్రైనేజీ వేస్తారు. ఎన్ని అంతస్థులు నిర్మించుకున్నా అధికారులు మిన్నకుండిపోతారు. రిజిస్ట్రేషన్లు లేకుండానే వ్యాపారులు ప్లాట్లు కొనుగోలు చేస్తారు. భారీ అంతస్థులు నిర్మిస్తారు. కొందరు భారీ భవనాలు నిర్మిస్తే మరికొందరు అనుమతి లేకుండా భారీ షెడ్లు, కట్టెల మండిలు, బిస్కెట్ కంపెనీలు ఏర్పాటు చేశారు. అనుమతులు అవసరం లేకుండా నిర్మించే ఈ కాలనీల భాగోతం ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్‌లో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణలో ఎక్కడైనా ఇళ్లు నిర్మించుకోవాలంటే ప్రభుత్వం నుంచి అనుమతి తీసుకోవాలి. అనుమతి లేకుండా కట్టిన భవనానికి కనీసం పన్నులైనా వేయాలి. మూసీ పరివాహక ప్రాంతాలలో గతంలో ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న గడ్డి భూముల్లో అక్రమ లేఅవుట్లలో నిర్మించిన ఇళ్ల యజమానుల వద్ద అధికారులు రూ.లక్షలలో ముడుపులు దండుకుని అక్రమ లేఅవుట్లు ప్రోత్సహిస్తుండడంతో కొందరు యధేచ్ఛగా అక్రమ లేఅవుట్లు సృష్టించి అందినకాడికి దండుకుంటున్నారు. గతంలో మూసీ సుందరీకరణ ప్రాజెక్ట్‌లో భాగంగా రామంతాపూర్ భగాయత్ పరిధిలోని సుమారు 87 ఎకరాలను 2004లో అప్పటి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. హెచ్ఎండిఎ అధికారులు ఈ భూములను గ్రీన్‌సిటీగా మార్చుతామని హామీ ఇచ్చి 40:60 పద్దతిలో భాగస్వామ్య పద్దతిలో అభివృద్ధి చేసేందుకు నిర్ణయించారు. ప్రాజెక్ట్ పనులు నత్తనడకన సాగడంతో కొందరు గడ్డి భూముల యజమానులు రాత్రికి రాత్రే లేఅవుట్లుగా రూపొందించి నిర్మాణాలు చేశారు. ఈ భూములు కొనుగోలు చెల్లదని, ఇందులో ఎటువంటి నిర్మాణాలు చేయకుండా చూడాలని అప్పట్లో ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. అంబర్‌పేట ట్రీట్‌మెంట్ ప్లాంటు నుంచి మూసీ వెంట ఉప్పల్ నల్ల చెరువు వరకు మూసీ కాలువ వెంట సుందరీకరణ చేయాలని గతంలో నిర్ణయించారు. స్వాధీనం చేసుకున్న భూముల గురించి గతంలో పత్రికా ప్రకటనలు జారీ చేశారు. అయితే కొందరు భూయజమానులు అధికారులతో కుమ్మకై గడ్డి భూములను లేఅవుట్లుగా చేశారు. ఈ భూముల విషయం తెలియని అమాయకులు భూములు కొనుగోలు చేసి భారీ భవనాలు నిర్మిస్తున్నారు. ప్రభుత్వం గతంలో అవార్డు పాస్ చేసిన ఈ భూములను తిరిగి డీనోటిపై చేసింది. అయితే ఇప్పటికి ఇందులో ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదు. పన్నులు వసూలు చేయడం లేదని పలువురు పేర్కొంటున్నారు.

**భగాయత్ భూముల్లో అక్రమ నిర్మాణాలు :** రామంతాపూర్ కెసిఆర్‌నగర్ సమీపంలోని సర్వేనెం.35 నుంచి 39, 43 నుంచి 46 వరకు ఉన్న భూములతో పాటు, అనేక సర్వే నెంబర్లలో తప్పుడు పత్రాలు సృష్టించి గతంలో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు చేశారు. కొందరు నోటరీ పేపర్లు తీసుకుని ఇళ్లతోపాటు, కట్టెల మండీలు, బిస్కెట్ కంపెనీలు నిర్మించారు. దీని పై అప్పటి ప్రభుత్వం కెసిఆర్‌నగర్‌లో ఇళ్లు నిర్మించుని ఉన్న వారి ఇళ్లకు ఇంటి నెంబర్లు ఇస్తామని చెప్పడంతో రియల్ వ్యాపారులు రెచ్చిపోయి అక్రమ లేఅవుట్లు చేసి ఇళ్ల నిర్మాణాలు చేశారు. ఈ భూములకు సమీపంలో ఉన్న గడ్డి భూములలో బాలకృష్ణనగర్, కెసిఆర్‌నగర్, శ్రీరామకాలనీ, వెంకటసాయి కాలనీ, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణకాలనీ, సాబేరా కాలనీ, కురుమనగర్, లక్ష్మి శ్రీకాంత్‌నగర్, కెటిఆర్‌నగర్, శ్రీసాయికృష్ణ తదితర పేర్లతో లేఅవుట్లు రూపొందించి విక్రయాలు చేశారు. గతంలో ఈ భూములలో నిర్మాణాలు చేయకుండా చూడాలని గ్రేటర్ కమిషనర్ ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోకపోవడం గమనార్హం. మొదట చిన్న చిన్న గదులు నిర్మించి వాటికి తర్వాత భారీ భవనాలు నిర్మిస్తున్నారు. కొందరు ఎటువంటి అనుమతులు లేకుండా బాహటంగానే పెద్ద భవంతులు సైతం నిర్మిస్తున్నా అధికారులు తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తుండడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు బేఖాతర్ :** రామంతాపూర్ భగాయత్ పరిధిలో మూసీ కాలువ సమీపంలో భూములను గతంలో హెచ్ఎండిఎ మెట్రో రైలు ప్రాజెక్ట్‌కు కేటాయించింది. అయితే ఈ భూములను గత జిహెచ్ఎంసి ఎన్నికల ముందు ప్రభుత్వం డీనోటీపై చేసింది. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ భూములలో ఎటువంటి అనుమతులు ఇవ్వడం లేదు. వీరి నుంచి పైసా పన్నులు వసూలుచేయడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఒక వైపు ఆదేశాలు ఇస్తున్నా రామంతాపూర్ భగాయత్ కాలనీల నుంచి ఎటువంటి పన్నులు వసూలు చేయకపోవడం గమనార్హం. అనుమతి లేకుండా భారీ నిర్మాణాలతో పాటు, బిస్కెట్ కంపెనీలు, కట్టెల మండీలు, ఫంక్షన్‌హాల్స్ నిర్మిస్తున్నారు. కనీసం వీరి నుంచి కూడా ఒక్క పైసా పన్నులు వసూలు చేయకపోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి దీనిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## వేగవంతంగా నాలా పూడికతీత : అబ్రార్



అజంపుర ఆర్‌యుబి నాలాలో పూడికను తీయిస్తున్న అబ్రార్ తదితరులు

**మలక్‌పేట, మే 31 ప్రభాతవార్త :** వేగవంతంగా నాలా పూడికతీత పనులు చేపడుతున్నట్లు అజంపుర డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్ పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా అజంపుర రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద మూసీ నాలాలో పూడిక తీత పనులను జిహెచ్ఎంసి సిబ్బందితో చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు నిలువ ఉండకుండా నాలాలో పూడికను తీయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ గోవింద్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతుని ఆశీస్సులు అందరిపై వుండాలి : ఉప్పల శ్రీనివాస్‌గుప్త




ర్యాలీని ప్రారంభిస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త తదితరులు

**వనస్థలిపురం, మే 31 ప్రభాతవార్త :** టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో- కన్వీనర్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త హనుమంతుని ఆశీస్సులు అందరి మీద వుండాలని కోరుకున్నారు. శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా వానరులు (కోతులకు) భోజనంకోసం శుక్రవారం బిఎన్‌రెడ్డినగర్‌లోని సాహెబ్‌నగర్ లో జాగృతి అబ్యుదయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బైక్ ర్యాలీ కార్యక్రమానికి ఉప్పల ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాహెబ్‌నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి విగ్రహంనుండి కొహెడ గుట్ట శ్రీ ప్రసనానాంజనేయ స్వామి దేవాలయం బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నారని ఈ ర్యాలీ ఉద్దేశం గుట్ట మీద వున్న దాదాపు 200 వానరులకు ఆత్మీయ విందు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి అబ్యుదయ సంఘం చైర్మెన్ భావన శ్రీనివాస్, ఆంజనేయ స్వామి టెంపుల్ చైర్మెన్ శేషు, నిర్వాహకులు శ్రీనివాస్, మురళిదర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మేరు కులస్థుల సంక్షేమంకోసం ప్రభుత్వం కృషి చేయాలి : పోల్కం శ్రీనివాస్



మంత్రి దామోదర రాజనర్సింహ్మాను సన్మానిస్తున్న పోల్కం శ్రీనివాస్

**మలక్‌పేట, మే 31 ప్రభాతవార్త :** మేరు కులస్థుల సంక్షేమంకోసం ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర మేరు యువజన సంఘం ప్రెసిడెంట్, టిపిసిసి ఒబిసి సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ పోల్కం శ్రీనివాస్ పేర్కొన్నారు. పోల్కం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి దామోదర రాజనర్సింహ్మాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు కులస్థుల కులవృత్తి కుట్టు టెండర్ రేట్లను రాష్ట్ర ప్రభుత్వం పెంచాలని పేర్కొన్నారు. టైలర్ పని చేసుకుంటూ జీవించే మేరు కులానికి అన్యాయం జరుగుతుందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం శంకర్, వినయ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సిబిఐతోనే విచారణ జరపాలి: శంకర్‌రెడ్డి



ధర్నాలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శంకర్‌రెడ్డి

**సరూర్‌నగర్, మే 31 ప్రభాతవార్త:** గత బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారాన్ని ప్రస్తుతం అధికారంలోనున్న కాంగ్రెస్ ప్రభుత్వం సిబిఐచే విచారణ జరిపించాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సిబిఐచే దరా య్యప్తు చేయించాలని కాంగ్రెస్ కోరకపోవడాన్ని నిరసిస్తూ నగరంలో రాష్ట్ర బిజెపి ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు ఆయన పలువురితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రమైనదనీ అయితే ఈ కేసను కాంగ్రెస్ నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు.కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు లోపాయికారి ఒప్పందం చేసుకున్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఈ కేసులో నిజాలు బయటికి రావాలంటే సిబిఐతోనే దర్యాప్తు చేయించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావాలని రాష్ట్ర బిజెపి డిమాండ్ చేస్తున్నదని స్పష్టం చేశారు.

## సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న కోల శ్రీనివాస్, పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డిలు

**సరూర్‌నగర్, మే 31 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ కార్పొరేషన్ మీర్‌పేట్ సాయి విహార్‌నగర్ కాలనీ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కాలనీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సబితారెడ్డిని కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేకు కాలనీలో కలుషిత మంచినీరు, డ్రైనేజీ, కమ్యూనిటీ హాల్ తదితర సమస్యలను వివరించారు. ఈ మేరకు స్పందించిన సబితారెడ్డి కార్పొరేషన్ కమీషనర్‌తో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకోడ్ ముగియగానే కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నాయకులు భూక్య యెలమంద నాయక్, సురేష్ జోషి, వీరశర్మ, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, మే 31 ప్రభాతవార్త :** ఉప్పల్ భగాయత్ పరిధిలోని రాంరెడ్డినగర్ ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ బి.కిరణ్‌కుమార్ తెలిపారు. రామంతాపూర్ రాంరెడ్డినగర్ పీడర్ పరిధిలోని బాలకృష్ణనగర్, కెసిఆర్‌నగర్, శ్రీరామకాలనీ, వెంకటసాయి కాలనీ, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణకాలనీ, సాబేరా కాలనీ, కురుమనగర్, లక్ష్మి శ్రీకాంత్‌నగర్, కెటిఆర్‌నగర్, భరత్‌నగర్, కామాక్షిపురం, వాసవినగర్, రాంరెడ్డినగర్‌లలో ఉదయం 9గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని ఎఇ తెలిపారు.

**హబ్సిగూడలో...** హబ్సిగూడ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి రవీంద్రనగర్ పీడర్ పరిధిలోని జెఎస్ఎన్‌కాలనీ, మహేశ్వరినగర్, రవీంద్రనగర్, సైంటిస్ట్ కాలనీ, జాహీర్‌నగర్, నాగేంద్రనగర్, సాయి ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. 11 ఐఎస్ఐ పీడర్ పరిధిలోని గ్రీన్‌హిల్స్‌కాలనీ, జిజి కాలనీ, వివినగర్, రవీంద్రనగర్, హెచ్ఎంటి పీడర్ పరిధిలోని హైకోర్టు కాలనీ, బ్యాంక్ కాలనీ, హెచ్ఎంటినగర్,బాపూజీనగర్, తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

# ఊరూరా, వాడవాడలా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ధి సంబరాలు నిర్వహించాలి: సబితారెడ్డి



రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మే 31 ప్రభాతవార్త:** మహేశ్వరంలోని వాడవాడలా, ఊరూరా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల సంబరాలను నిర్వహించాలని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ దీన్‌దయాళ్‌నగర్ ఆర్‌సిఐ రోడ్డులోనున్న క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆమె పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామీణ మండలాలు, మున్సిపాలిటీలు, మునిసిపల్ కార్పొరేషన్లు, జిహెచ్ఎంసి డివిజన్లలలో జూన్ 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు బిఆర్ఎస్ అధిష్టానం సూచించిన విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఇందులో భాగంగా 1న సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు నివాళులర్పించి కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. 2వ తేదీన జిల్లెలగూడ చందన చెరువు కట్టపై ఉన్న అమర వీరుల స్థూపం వద్ద అమరుల కుటుంబాలకు, ఉద్యమకారులకు సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మూడవ తేదీన నియోజకవర్గవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో జాతీయ జెండాలు, బిఆర్ఎస్ పార్టీ పతాకాలు ఆవిష్కరించి స్థానిక ఆసుపత్రులు, అనాధాశ్రమాల్లో పండ్లు, స్వీట్లు పంపిణీ చేయాలని ఆమె సూచించారు. జిల్లెలగూడ చందన చెరువు వద్ద అమరుల స్థూపం వద్ద జరిగే కార్యక్రమానికి తాను స్వయంగా హాజరై అమర వీరుల కుటుంబాలను, ఉద్యమకారులను సన్మానిస్తానని ఆమె వెల్లడించారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మీర్‌పేట్, బడంగ్‌పేట్ కార్పొరేషన్ల పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్‌రెడ్డి, రామిడి రాంరెడ్డి, నియోజకవర్గ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, కార్పొరేటర్ సిద్దాల లావణ్య బీరప్ప, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కో-ఆప్షన్ సభ్యుడు ఖలీల్ పాష, మీర్‌పేట మాజీ సర్పంచ్ ఆర్.గోపాల్, మాజీ ఎంపిటిసి లలితా జగన్, సుర్వి లత శేఖర్‌గౌడ్, మహిళాధ్యక్షురాలు జమాల్‌పూర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడకు మారనున్న ఉప్పల్ మండల తహసీల్దార్ కార్యాలయం

### ఉప్పల్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం



ఉప్పల్ చౌరస్తాలోని తహసీల్దార్ కార్యాలయం దృశ్యం.

**ఉప్పల్, మే 31 ప్రభాతవార్త :** ఉప్పల్ చౌరస్తాలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి అధికారులు చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఉప్పల్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉన్న స్థలాన్ని అనుకుని ఉన్న ఉప్పల్ రెవెన్యూ కార్యాలయం, పౌరసరఫరా కార్యాలయం తొలగించి అక్కడే వంద పడకల ఆసుపత్రి నిర్మించేందుకు రంగం సిద్దం చేస్తున్నారు. ఎల్‌బినగర్, సికింద్రాబాద్‌కు వెళ్లే దారితోపాటు వరంగల్ జాతీయ రహదారిని అనుకుని ఉండడంతో ఉప్పల్ చౌరస్తాలోనే ఆసుపత్రికి అనువుగా ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న భవనం పక్కనే భారీ స్థాయిలో వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. అయితే ఉప్పల్ తహసీల్దార్ కార్యాలయాన్ని హబ్సిగూడలోని పాత క్యాంపు కార్యాలయానికి మార్చేందుకు రంగం సిద్దం చేస్తున్నారు. అక్కడే పౌరసరఫరాశాఖ కార్యాలయం ఏర్పాటు చేస్తారని అధికారులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తహసీల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయాలని కొందరు పేర్కొంటున్నారు. రెండతస్థులు ఉన్న ఈ భవనంలో తహసీల్దార్ కార్యాలయంతోపాటు, పౌరసరఫరా శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలని కొందరు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా రామంతాపూర్‌లో అద్దె భవనంలో ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కూడా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయాలని ఆదేశాలు వచ్చినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఉప్పల్ భగాయత్‌లో 2వేల గజాల స్థలంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటు చేస్తారని అధికారులు పేర్కొంటున్నారు. అద్దె భవనంలో ప్రభుత్వ కార్యాలయాలు ఉండరాదని సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొంటున్నారు.

## జమ్మిగడ్డలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కుషాయిగూడ, మే 31 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మత్తుల కారణంగా జమ్మిగడ్డ 11 కెవి విద్యుత్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఈనెల జూన్ 1 శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి 4.30. గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని కుషాయిగూడ విద్యుత్ ఏఈ రామకృష్ణ తెలిపారు. కుషాయిగూడ సబ్ స్టేషన్ జమ్మిగడ్డ 11 కెవి విద్యుత్తు మరమ్మత్తుల కారణంగా ఫీడర్ పరిధిలోని జై కిసాన్ కాలనీ భగత్‌నగర్, నెహ్రూనగర్, విరాట్‌నగర్, శివసాయినగర్, సింగిరెడ్డి స్వామిరెడ్డి కాలనీ, వివిఎస్‌రెడ్డి కాలనీ, హనుమాన్‌నగర్, భాగ్యనగర్ ఇండస్ట్రియల్ ఏరియా ప్రాంతాలలో విద్యుత్ సరఫరా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల 30 నిమిషాల వరకు నిలిపివేయబడుతుందన్నారు. అంతరాయానికి ప్రజలు సహకరించాలని కోరారు.

## దశాబ్ది వేడుకలను విజయవంతం చేయాలి: మురుకుంట్ల అరవింద్ శర్మ

**ఎల్.బి.నగర్, మే 31 ప్రభాతవార్త:** జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ విజ్ఞప్తి చేశారు. మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ముగింపు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న 3 రోజుల ఉత్సవాలలో భాగంగా జూన్ 1 న సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్ నుండి బయలుదేరి అమరవీరుల స్థూపం వద్ద టిఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో నివాళి అర్పించడం జరుగుతుందని, 2న ఉదయం 9గంటలకు తెలంగాణ భవన్‌లో జెండా ఆవిష్కరణ, 10గంటలకు కెసిఆర్ సభ జరుగుతుందని ఆర్కేపురం డివిజన్ నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలి: చింతల



పనులు చేపిస్తున్న చింతల సురేంద్రనాథ్ యాదవ్

**ఎల్.బి.నగర్, మే 31 ప్రభాతవార్త:** వర్షాకాలం సమీపిస్తుండడంతో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో చెట్లు పెరగడంతో విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి శుక్రవారం పలు కాలనీలలో పెద్దగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగింపచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు పెద్దగా పెరగడం వల్ల వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలని ఏఈ ఉదయ్ భాస్కర్‌కి విజ్ఞప్తి చేయడంతో పలు కాలనీలలో చెట్ల కొమ్మలను తొలగించారని తెలిపారు.

## లక్ష మల్లెపూలతో హనుమంతుడికి అభిషేకం



లక్ష మల్లెపూలతో స్వామివారికి అభిషేకం దృశ్యం
పూజలు నిర్వహిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు,

**ఎల్.బి.నగర్, మే 31 ప్రభాతవార్త:** హనుమజ్జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కొత్తపేట మారుతి నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి శ్రీ రాజరాజేశ్వరి శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి వారి దేవాలయంలో గత నాలుగు రోజులుగా హనుమత్ జయంతి వేడుకలు భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం విశేష మధు అభిషేకం లక్ష మల్లెపూలతో అభిషేకం నీరాజనం మంత్ర పుష్పములు తదితర కార్యక్రమాలను దేవాలయం ప్రధాన అర్చకుడు గుండె పూడి సుధీర్ శర్మ నేతృత్వంలో నిర్వహించారు. లక్ష మల్లెపూల అభిషేకం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాగా గురువారం రాత్రి భక్తి పూర్వక సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా శివుడు శ్రీరాముడు సీతాదేవి హనుమంతుడి దేవతామూర్తుల వేషాదరణలో నిర్వహించిన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవాలయం ప్రతినిధులు మురళీధర్ రావు, మల్లేశం, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ: బొల్గం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బొల్గం యశ్పాల్ గౌడ్ తదితరులు

**ఎల్.బి.నగర్, మే 31 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హనుమాన్‌యువసేన అధ్యక్షులు బోల్గం యశ్పాల్ గౌడ్ తెలిపారు. యశ్పాల్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం జూన్ 1వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను శుక్రవారం కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. హనుమాన్ యువసేన ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి పూజా కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘాలు, యువజన సంఘాలు, మహిళా సంఘాలు, భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారి ఆశీస్సులు తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ యువసేన నాయకులు కిరణ్ కుమార్, వినోద్ కుమార్, వెంకటేష్, సంప్రీత, అశోక, తరుణ్, విష్ణు యశ్వంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మీర్‌పేట్ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

**సరూర్‌నగర్, మే 31 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మీర్‌పేట్ పెద్ద చెరువు దిగువన ఉన్న టిఆర్ఎస్ కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవం శనివారం జరుగుతుందని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి సేవా సమితి తెలిపింది. హనుమాన్ జన్మోత్సవం, ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఉదయం గణపతి పూజ, గణపతి, సుబ్రమణ్య స్వామి, బాలాంజనేయ స్వామి, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివార్లకు పంచామృత అభిషేకం, అనంతరం మన్యుసూక్త హోమం, గోపూజ 10.30 గంటలకు శ్రీ సువర్చల సహిత శ్రీ ఆంజనేయ స్వామి వారికి లోక కళ్యాణార్థం దివ్య కళ్యాణోత్సం, అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నదాన కార్యక్రమం ఉంటాయని సమితి ప్రతినిధులు తెలిపారు. సాయంత్రం కాలనీ పురవీధుల్లో భజనలతో ఊరేగింపు, అనంతరం ఆలయంలో స్వామివారి పవళింపు సేవా కార్యక్రమాలు ఉంటాయని వెల్లడించారు. ఈ మేరకు ఆంజనేయ జన్మోత్సవ కార్యక్రమం, ఆలయ తృతీయ వార్షికోత్సవాన్ని భక్తులు విజయవంతం చేయాలని వారు కోరారు.

## రంజిత్‌రెడ్డి గెలవాలని దర్గాలో ప్రార్థనలు: మహమ్మద్

**ఎల్.బి.నగర్, మే 31 ప్రభాతవార్త:** చేవెళ్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్కే.మహమ్మద్ అన్నారు. శుక్రవారం చింతలకుంటలోని సయ్యద్ షాహ అబ్దుల్ ఖాదర్ దర్గాలో మహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గం మైనార్టీలందరూ రంజిత్‌రెడ్డి వైపే ఉన్నారని అన్నారు. భారత ప్రధానిగా రాహుల్ గాంధీ కావాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్‌తోనే యువతకు, మైనార్టీలకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 101 కొబ్బరికాయలు, చాదర్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి.గౌస్, మహమూద్, మొయినుద్దీన్, నాసిర్, హైమద్ పాషా, ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పేదలకు వరం : ఎంపిఆర్

**ఉప్పల్, మే 31 ప్రభాతవార్త :** సిఎం సహాయనిధి నిరుపేదలకు ఒక వరం లాంటిదని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు కాప్రా కందిగూడకు చెందిన జె.నర్సింగ్‌రావుకు అనారోగ్య సమస్యతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండడంతో ఆయనకు సిఎం సహాయనిధి ద్వారా రూ.2లక్షల పదివేల ఎల్‌ఒసి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సిఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని, అర్హులైన పేదలు దీనిని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, కాంగ్రెస్ నేతలు రాఘవరెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.